
# కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు ప్రజలు నమ్మరు

- ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయం
- సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవడం ఖాయం
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- తుంగతుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

తుంగతుర్తి, అక్టోబర్ 4 : కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వెంపటి రోడ్డులో రూ.కోటి 10 లక్షలతో నిర్మించిన నూతన క్యాంప్ కార్యాలయం, వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఒక లక్షా 20 వేల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా సాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, 13 వేల మందికి కల్యాణ లక్ష్మి, 50 వేల మందికి ఆసరా పింఛన్లు, దళిత బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, రుణమాఫీ వంటి పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశలో ప్రతి నియోజకవర్గ కేంద్రానికి ఎమ్మెల్యే క్యాంప్ వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో తలపెట్టిన ఆశీర్వాద సభ, అభివృద్ధి సభలు అనుకున్న దానికంటే రెట్టింపు దశలో ప్రజలంతా ఆశీర్వదించినట్లు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా తుంగతుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు, జిల్లా రైతు బంధు కో-ఆర్డినేటర్ ఎస్.ఎ.రజాక్, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తిరుమలగిరి మార్కెట్ చైర్‌పర్సన్ ప్రవంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ రజినీ, మార్కెట్ చైర్మన్ సురేందర్‌నాయక్, మాజీ చైర్మన్ పులుసు యాదగిరి, ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, రైతు బంధు సమితి మండల కన్వీనర్ దొంగల శ్రీను, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, దామోదర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### 350 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

తిరుమలగిరి : ప్రతి కుటుంబానికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి తిరుమలగిరి మున్సిపాలిటీలో 150 మందికి, అలాగే మండలంలో 200 మందికి మొత్తం 350 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాతే ఇక్కడ అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు.


తిరుమలగిరిలో గృహలక్ష్మి పట్టాలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

### ఎమ్మెల్యే కిశోర్ వచ్చిన తర్వాతే తుంగతుర్తి అభివృద్ధి

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ వచ్చిన తర్వాతే తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తుంగతుర్తి గతంలో కరువు ప్రాంతంగా ఉండేదని, కక్షలు కార్పణ్యాలతో రక్తపాతం తప్పా అభివృద్ధి జరుగలేదన్నారు. కిశోర్‌కుమార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున నిధులు తెచ్చి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం జలాలు రావడంతో ఈ ప్రాంతంలో సిరుల పంటలు పండుతున్నట్లు పేర్కొన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను అలాగే తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్‌ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, ఎంపీపీ స్నేహలత, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ రజనీ, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

### బతుకమ్మ చీరెలు, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

మోత్కూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల పండుగలను గౌరవించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరెలు, యువతకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పనాలక్ష్మీనర్సింహారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోశ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, దబ్బెటి విజయరమేశ్, కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, కమిషనర్ శ్రీకాంత్, మండల ప్రత్యేకాధికారి యాదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

మోత్కూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఇటీవల మృతిచెందిన జోగు భాస్కర్, మహేశ్వరం సోమయ్య కుటుంబాలను పరామర్శించి రూ.1.50 లక్షల చొప్పున సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ ఆనందభాస్కర్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, జడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోశ్ రెడ్డి, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఏడీఓ విద్యాసాగర్, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు రమేశ్, బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, మార్కండేయ సొసైటీ చైర్మన్ కె.సత్యనారాయణ, స్ఫూర్తి సొసైటీ చైర్మన్ మంచే గోవర్ధన్, మేనేజర్ వేముల నర్సయ్య, చేనేత సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పల్లెలు అభివృద్ధి

మోత్కూరు : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. మోత్కూరు మండలంలోని పాడిచేడులో రూ.5 లక్షలతో నిర్మాణం చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే రూ.8 లక్షలతో నిర్మాణం చేయనున్న ఆరోగ్య ఉప కేంద్రం, కురుమ, వడ్డెర సంఘాల కమ్యూనిటీ భవన సముదాయాలకు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, సర్పంచ్ పేలపుడి మధు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాసోజు శంకరమ్మ, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షుడు రమేశ్, కళ్యాణ్ చక్రవర్తి, మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లం అనిత, పీఆర్ ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కిశోర్‌ను కలిసిన గ్రంథాలయ చైర్మన్ విష్ణు

అడ్డగూడూరు : మండల గ్రంథాలయ చైర్మన్ పాశం విష్ణు తిరుమలగిరిలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, చిర్రగూడూరు సర్పంచ్ కమ్మంపాటి పరమేశ్, బీఆర్ఎస్ కోటమర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి నరేశ్, నాయకులు శ్రీరాముల అయోధ్య, మండల లతీఫ్ పాల్గొన్నారు.


స్పోర్ట్స్ కిట్‌ను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కళావతి

## ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

- ఎంపీపీ కళావతిసంజీవరెడ్డి

నూతనకల్, అక్టోబర్ 4 : ఆడబిడ్డల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఆ దిశగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ చీరెలు, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసి మాట్లాడారు. ఆడపడుచులకు పండుగ కానుకగా ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, సర్పంచులు చూడి లింగారెడ్డి, కొంపెల్లి రామ్‌రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మన్నె రేణుక

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎంపీపీ మన్నె రేణుక

అర్వపల్లి, అక్టోబర్ 4 : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి ఫిడర్‌ను వేరు చేయాలని ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్‌ను ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.


నాగారంలో గ్రామాలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేక అధికారి శ్రీధర్

## బతుకమ్మ చీరెలు, క్రీడా సామగ్రి పంపిణీ

మద్దిరాల, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు బతుకమ్మ చీరెలు, క్రీడా సామగ్రిని మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, కార్యదర్శులు శ్రీనివాస్, మహేశ్, నదీమ్ పాల్గొన్నారు.

నాగారం : బతుకమ్మ పండుగ కానుకగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే చీరెలు మండల కేంద్రానికి చేరుకున్నాయి. 8,793 చీరెలు నాగారం మండల కేంద్రంలో ఆయా గ్రామాలకు పంపిణీ చేసినట్టు ఎంపీడీఓ గాలి శోభారాణి తెలిపారు. ఆమె వెంట ఎంపీపీ దార శ్రీనివాస్, సూపరింటెండెంట్ ముత్తయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా వెంకటేశ్

నాగారం, అక్టోబర్ 4 : నాగారం ట్రాక్టర్ యూనియన్‌ను బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కుంభం వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా బాలగోని సోమశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బొబ్బిలి లింగమల్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొబ్బిలి కిరణ్, జక్కుల రాజు, బందారపు ఉపేందర్, కిరణ్, జక్కుల రాజు, బందారపు ఉపేందర్, కన్నెబోయిన చిన్న అంజయ్య, అనంతుల సత్తయ్య, నరేశ్, తోట సాయి ఉన్నారు.


జిల్లా శంకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మహేంద్రనాథ్

## జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్‌కు శుభాకాంక్షలు

అడ్డగూడూరు, అక్టోబర్ 4 : జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా జిల్లా శంకర్ బుధవారం హైదరాబాద్‌లోని పరిశ్రమల భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, యాదాద్రి భువనగిరి జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ నాగారం అంజయ్య, నాయకులు లింగాల అశోక్‌గౌడ్, మేకల జగన్, చిప్పలపల్లి నరేందర్, కట్ట యాదగిరి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

యాదగిరిగుట్ట, అక్టోబర్ 4 : మండలంలోని పెద్దకందుకూరిలో ఇటీవల మృతి చెందిన మద్దెల మల్లేశ్, నల్ల శ్రీను కుటుంబానికి గుండ్లపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండ్లపల్లి వెంకటేశ్‌గౌడ్ బుధవారం రూ. 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి రంజిత్ గౌడ్, నాయకులు గుండ్లపల్లి కృష్ణ, సత్యనారాయణ, గడ్డమీది రాజేశ్వర్, కేతావత్ ఉపేందర్ నాయక్, కందుల మల్లేశ్, గుండ్లపల్లి శంకర్, నరేశ్, వెంకటేశ్, సత్యనారాయణ, గుర్రం మహేందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

నూతనకల్, అక్టోబర్ 4 : మండలంలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన మల్యాల నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కుటుంబానికి బుధవారం గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం, బీఆర్ఎస్ మండల నాయకుడు పన్నాల సైదిరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి పరమేశ్, వార్డు సభ్యులు యాదగిరి, గట్టయ్య, లింగయ్య, గురువయ్య, సత్తయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

## నేడు తుంగతుర్తికి మంత్రులు, ఎమ్మెల్యే రాక

తుంగతుర్తి, అక్టోబర్ 4 : మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ గురువారం తుంగతుర్తి పర్యటనకు వస్తున్నట్లు గౌడ సంఘం నాయకుడు గుండగాని రాములుగౌడ్ తెలిపారు. పర్యటన సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. గౌడ సంఘం సభ్యులు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.